
చంద్రబాబునాయుడుతో ఎంపీలు రామ్మోహన్‌నాయుడు, గల్లా జయదేవ్

అరాచకంపై శంఖారావం


నారా లోకేశ్

● జిల్లాలో 11 నుంచి నారా లోకేశ్ పర్యటన ● ఇచ్ఛాపురంలో తొలిసభ నిర్వహణ

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి నారా లోకేశ్ శంఖారావం పూరించను న్నారు. ఇప్పటికే విశాఖ వరకూ యువగళం పాదయాత్ర పూర్తిచే శారు. మిగిలిన నియోజకవర్గా ల్లోనూ పర్యటించేలా 'శంఖారావం యాత్ర' పేరుతో ఉత్తరాంధ్ర నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించను న్నారు. ప్రజలు, పార్టీ శ్రేణుల్లో చైత న్యం నింపడమే లక్ష్యంగా ఈ కార్యక్ర మాన్ని రూపొందించారు. రోజుకు మూడు నియోజకవర్గాల్లో లోకేశ్ పర్యటి స్తారు. మొత్తం పర్యటన యాభై రోజులు కొనసాగనుంది. ఇచ్ఛాపురంలో ఈ నెల 11న తొలిసభ జరగనుంది. రానున్న ఎన్నికలకు పార్టీ కేడ ర్‌ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో యువనేత పర్య టన సాగనుంది. వైసీపీ పాలనలో వైఫల్యాలు వివ రిస్తూ.. దోపిడీ విధానాలు ఎండగట్టనున్నారు. అదే సమయంలో వివిధ వర్గాలకు భరోసా కల్పిస్తూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేయను న్నారు. ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను ఏ విధం గా ఎదుర్కోవాలనే అంశాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు. నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లి కేడర్‌తో సమా వేశమవుతారు. ఉత్తరాంధ్రలో జగన్ అండ్ కో చేసిన విధ్వంసం, ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్య లు, వాటి పరిష్కారానికి అధికారంలోకి వచ్చాక చేపట్టా ల్సిన చర్యలపై సమావేశంలో చర్చిస్తారు. శంఖారావం యాత్ర సందర్భంగా వైసీపీ పాలనలో తప్పుడు కేసులు, వేధింపులకు గురైన కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజల కు లోకేశ్ భరోసా కల్పిస్తారు.

● షెడ్యూల్ ఇలా..

నారా లోకేశ్ ఈ నెల 11న ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. 12న నరసన్నపేట, శ్రీకాకుళం, ఆమదాలవలస నియోజకవర్గాల్లో పర్యటన చేపడతారు. 13న పాతపట్నంలో పర్యటిస్తారు. తర్వాత పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో ఆదేరోజు శంఖారావం కార్యక్రమం జరగనుంది. 15న ఎచ్చెర్ల నియోజకవర్గంలో పర్యటిస్తారు.

విజయవంతం చేయండి

● టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్న

టెక్కలి, ఫిబ్రవరి 8: టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్ ఈనెల 11 నుంచి చేపట్టనున్న శంఖారావ యాత్రను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. లోకేష్ ఉత్తరాంధ్రలో పర్యటించడంతో పాటు ఎన్నికల శంఖారావం పూరించనున్నా రని తెలిపారు. ఈ శంఖారావంపై రూపొందించిన ప్రత్యేక వీడియో విడుదల చేసి ప్రజల్ని చైతన్యపరచడమే శంఖారావ యాత్ర లక్ష్యమని తెలిపారు. ఈ యాత్రలో పార్టీ శ్రేణులు, అభిమానులు, అన్ని వర్గాలు ప్రజలు పాల్గొనాలని కోరారు.


అచ్చెన్నాయుడు

ఐదు కులాలను ఓబీసీ జాబితాలో చేర్చండి

● ఎంపీ రామ్మోహన్‌నాయుడు వినతి

(ఆంధ్రజ్యోతి-శ్రీకాకుళం)

ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన తూర్పుకాపు, కళింగవైశ్య, శిష్టక రణం, సొండి, అరవ కులాలను ఓబీసీలో చేర్చే విషయంపై కేంద్రప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు డిమాండ్ చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం జీరో అవర్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర జాబితాలో బీసీల్లో ఉన్న ఐదు ఉప కులాలు.. కేంద్రానికి సంబంధించిన ఓబీసీ జాబితాలో చోటు దక్కకపోవడంతో అన్ని విధాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా కులాలకు చెందిన వారు ఉత్తరాంధ్రతో పాటు ఏపీలో దాదాపు 12లక్షల మంది ఉన్నా రని వివరించారు. వీరిని ఆదుకునేందుకు కేంద్ర వెనుకబడిన వర్గాలు, సామాజిక న్యాయశాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాల్సి ఉందని చెప్పారు. అమలులో జాప్యం వద్దని కోరారు. అలాగే టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడును ఢిల్లీలో ఎంపీ రామ్మోహన్‌నా యుడు, మరో ఎంపీ గల్లా జయదేవ్ కలిశారు.

అరసవల్లి డీసీగా రమేష్‌బాబు


బాధ్యతలు స్వీకరిస్తున్న డీసీ రమేష్‌బాబు

అరసవల్లి, ఫిబ్రవరి 8: అరసవల్లి దేవస్థానం లో డిప్యూటీ కమిషనర్‌గా డీఎల్‌వీ రమేష్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వర కూ పనిచేసిన ఈవో హరి సూర్యప్రకాష్‌ను ప్రభు త్వం బదిలీ చేస్తూ.. డీసీ గా రమేష్‌బాబును నియ మించింది. రమేష్‌బాబు గతంలో అన్నవరం సత్య నారాయణస్వామి దేవస్థా నంలో ఏసీగా మూడేళ్ల పని చేశారు. బదిలీపై అరసవల్లి డీసీగా వచ్చారు. ఈ మేరకు ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆయనకు మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని.. డీసీగా బాధ్యతలు స్వీక రించారు. కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖాధికారి సుధారాణి, సూప రింటెండెంట్ ప్రసాద్ పట్నాయక్, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

● రథసప్తమి ఏర్పాట్లపై నేడు సమావేశం

రథసప్తమి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆర్డీవో రంగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించను న్నారు. దేవదాయశాఖ, పోలీసుశాఖ, అగ్నిమాపక శాఖ, మునిసిపల్ శాఖ, విద్యుత్తు శాఖ, రెవెన్యూశాఖ, వివిధ శాఖలతో ఉదయం 10 గంట లకు సమావేశం జరుగుతుందని డీసీ డీఎల్‌వీ రమేష్‌బాబు తెలిపారు.

డీవార్మింగ్ మాత్రలు పక్కాగా వేయాలి

● డీఎంహెచ్‌వో బి.మీనాక్షి

అరసవల్లి, ఫిబ్రవరి 8: అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశా లలు, జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులకు నులిపురుగుల నిర్మూల న(డీవార్మింగ్) మాత్రలు పక్కాగా వేయాలని డీఎంహెచ్‌వో బి.మీనాక్షి అన్నారు. జిల్లాలో శుక్రవారం డీ వార్మింగ్ డే, 16న మ్యాప్ అప్ డే కార్య క్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు గురువారం తన కార్యాలయంలో పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. డీవార్మింగ్ మాత్రల వినియోగంపై అపోహలు అవసరం లేదన్నారు. 1 నుంచి 2 ఏళ్లలోపు పిల్లలకు సగం మాత్రను, 3 నుంచి 19ఏళ్ల వారికి ఒక మాత్ర వేయించాలన్నారు. సమావేశంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య జిల్లా సమ న్వయకర్త సీపీ శ్రీదేవి, మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ ప్రకాష్, గురుకుల విద్యాసంస్థల సమన్వయకర్త బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

రేపు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

కలెక్టరేట్, ఫిబ్రవరి 8: జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు ఈ నెల 10న నిర్వహిస్తున్నట్టు జడ్పీ సీఈవో డి.వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుంచి ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని తెలిపారు.

మూడో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 8: బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల బీపీఈడీ, డీపీఈడీ విద్యార్థుల మూడో సెమిస్టర్ ఫలితాలను వీసీ కేఆర్ రజని గురువారం విడుదల చేశారు. అలాగే ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ (ఈసీసీఈ) సర్టిఫికెటు కోర్సు పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్, జ్ఞాన భూమి పోర్టల్‌లో అందుబాటులో ఉంచారు. ఈ పరీక్షలన్నీ గతేడాది డిసెం బరులో జరిగాయి.

జనంలోకి అటవీ జంతువులు



● ఉద్దానంలో భయం గొల్పుతున్న ఎలుగుబంట్లు
● వరుస దాడులతో బెంబేలెత్తుతున్న ప్రజలు
● పశువులపై దాడిచేస్తున్న అడవి పిల్లులు
● అడవులు అంతరించి పోవడమే కారణం


● వజ్రపుకొత్తూరు మండలం కొండపల్లి ప్రాథమిక పాఠశాల వద్ద బుధవారం మధ్యాహ్నం ఎలుగుబంటి హల్‌చల్ చేసింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు గట్టిగా కేకలు వేయడంతో పక్కనే ఉన్న తోటల్లోకి వెళ్లిపోయింది. కానీ ఏ క్షణాన మళ్లీ వచ్చి.. తమపై దాడి చేస్తుందేమోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

(టెక్కలి)

అటవీ జంతువులు జనవాసాల్లోకి ప్రవేశించడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఉద్దానం ప్రాంతంలో ఎలుగుబంట్లు గ్రామాల్లోకి చొరబడి దాడి చేస్తుండడంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మరోవైపు ఏనుగులు, అడవిపిల్లులు కూడా సంచ రిస్తుండడంతో కలవరపడుతున్నారు. అయితే వన్యప్రాణులు జనారణ్యంలోకి రావడమే మానవతప్పిదమే ప్రధాన కారణమని పర్యావేత్తలు పేర్కొంటున్నారు. మానవుడి దాష్టీ కాలతోనే అడవులు అంతరించి పోతున్నాయి. కొండలు తరిగిపోతున్నాయి. చెట్లు కనుమరుగవుతున్నాయి. దీంతో అడవుల్లో ఉండాల్సిన వన్యప్రాణులు గ్రామాల్లోకి వచ్చి సంచరిస్తున్నాయని చెబుతున్నారు.

● మసకబారుతున్న మహేంద్రగిరులు..

జిల్లాలో దట్టమైన దండకారణ్యం ఉంది. తూర్పు కనుమ ల్లోనే ఎత్తైన మహేంద్రగిరులు వన్యప్రాణులకు నిలయాలు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని లక్షల ఎకరాల్లో విస్తరించి ఉండే ఈ కొండలు.. అరుదైన పక్షులు, జంతువులకు ఆవాసాలు. సమయానుకూలంగా ఆహారంతో పా టు సమృద్ధిగా నీరు లభిస్తుంది. అందుకే ఇక్కడ ఎలుగుబంట్లు, జింక లు, అడవి పందులు, అలుగులు, నెమళ్లు, ఆడవి కోళ్లు, అరుదైన పక్షు లు, జంతు జాతులు మనుగడ సాధిస్తున్నాయి. అభివృద్ధి పేరిట కాల క్రమేణ మహేంద్రగిరులు మసకబారుతున్నాయి. ముఖ్యంగా ఒడిశా ప్రభుత్వం మహేంద్రగిరులను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సంక ల్పించింది. రోడ్డు, రవాణా సౌకర్యం మెరుగుపరచింది. దీంతో దండకార ణ్యాలు కాస్త చిట్టడువులుగా మారిపోతున్నాయి. మరోవైపు టేకు, గంధం వంటి చెట్లను నరికి కలప అక్రమ రవాణా సాగిస్తున్నారు. మందస, మెళియాపుట్టి, ఒడిశాలోని పర్లాకిమిడి, గుసాని వంటి ప్రాంతాలకు కల ప అక్రమంగా తరలిస్తున్నారు. చెట్లు కనుమరుగవడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. అలాగే మహేంద్రగిరుల్లో భారీ గంజాయి వనాలతో పాటు సారా తయారీ కేంద్రాలు వెలుస్తున్నాయి.

ఇవి చేయాలి..

సాధారణంగా నీరున్న ప్రాంతాల్లోనే వన్యప్రాణుల సంచారం అధికంగా ఉంటుంది. కానీ ఇటీవల అడవులు, కొండ ప్రాంతాల్లో నీరు లేకపోవడంతో వన్యప్రాణులు జనారణ్యంలోకి వస్తున్నాయి. అందుకే అడవులు, కొండ ప్రాంతాల్లో చెలమలు, చెక్ డ్యామ్‌లు, ఫైర్‌లైన్స్, సాసర్ పీట్లను ఏర్పాటు చేయాలి. నిఘా వలయాలు ఏర్పాటు చేస్తే వన్యప్రాణుల కదలికలను తెలుసుకోవచ్చు. వేటగాళ్లను నియంత్రించవచ్చు. సాసర్లు నిర్మించాలి. ఏటా వేసవిలో ట్యాంకర్లతో సాసర్లను నింపితే వన్యప్రాణుల దాహార్తిని తీర్చవచ్చు. సోలారు పంపుసెట్లు ఏర్పాటు చేస్తే దీనికి శాశ్వత పరిష్కారమార్గం చూపినట్టవుతుంది.

● ఈ నెల 1న వజ్రపుకొత్తూరు మండలం చీపురుపల్లి పంచాయతీ తల్లీ పిల్ల ఎలుగుబంట్లు బీభత్సం సృష్టించాయి. డెప్పూరు, గడూరు గ్రామాలకు చెందిన నలుగురిపై దాడి చేశాయి. ఈ ఘటనలో గడూరు గ్రామానికి చెందిన పిన్నాసి కుమారస్వామి, డెప్పూరుకు చెందిన లైశెట్టి నారాయణమ్మ తీవ్రంగా గాయపడి విశాఖపట్నంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

● 2022 జూన్ 20న వజ్రపుకొత్తూరు మండలం కిడిసింగి- వజ్రపుకొత్తూరు గ్రామాల మధ్య కొబ్బరితోటల్లో పని చేస్తున్న ఆరుగురిపై ఎలుగుబంటి దాడి చేసింది. అందులో ఒకరు మృతి చెందారు. అలాగే పదికి పైగా పశువులు సైతం గాయాలపాలయ్యాయి.

● 2018 జూన్ 11న సోంపేట మండలం ఎర్రముక్కాం, మందస మండలం దున్నూరు పరిసరాల్లో ఎలుగుబంటి మారణకాండ సృష్టించింది. తోటలో ఉన్న దంపతులపై దాడిచేసి చంపేసింది. మరో ఏడుగురిని తీవ్రంగా గాయపరచింది.

● కొద్ది నెలలుగా సోంపేట, మందస మండలాల్లో ఒక అడవి పిల్లి సంచరి స్తోంది. తోటలు, పొలాల్లో కట్టిన పశువులు, లేగదూడలపై దాడి చేస్తోంది. పదుల సంఖ్యలో లేగదూడలను చంపేసింది.

గతంలో ఒడిశా, ఏపీ అధికారులు సంయుక్త దాడులు నిర్వహించేవారు. ఇటీవల తగ్గు ముఖం పట్టాయి. అటు వన్యప్రాణుల వేట సైతం యథేచ్ఛగా సాగిపోతోంది. ఏడాది కిందట మహేంద్రగిరుల్లో వేటాడి పట్టుకున్న అలుగును విక్రయిస్తుండ గా నలుగురు యువకులు అటవీ శాఖ అధికారులకు పట్టుబడ్డారు.

● తలదాచుకునే మార్గం లేక..

హుద్‌హుద్, తితలీ.. ఇలా వరుస తుపాన్లు జిల్లాను అతలాకుతలం చేశా యి. ఉద్దానం, మైదానం ప్రాంతాల్లో వేలాది కొబ్బరిచెట్లు నేలకొరిగాయి. జీడి మామిడి తోటలు దారుణంగా నాశనమయ్యాయి. టెక్కలి డివిజన్‌లో మొగలి డొంకలు పూర్తిగా కనుమరుగయ్యాయి. దీంతో ఎలుగుబంట్లు, అడవిపందులు తలదాచుకునేందుకు మార్గాలు లేకుండా పోయాయి. బయటకు వస్తున్న వన్య ప్రాణులు మనుషులు తమకు ఎక్కడ హానీ తలపెడతారోనని ఎదురుదాడి చేస్తున్నాయి. ఈ క్రమంలో మనుషులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అటవీశాఖ అధికారులు సంరక్షణ చర్యలు చేపట్టడం లేదనే ఆరోపణలు ఉన్నా యి. సోంపేట, మందస మండలాల్లో అడవిపిల్లి దాడిలో లేగదూడలు మృత్యు వాత పడుతున్నా పట్టించుకోవడం లేదని బాధిత రైతులు చెబుతున్నారు. చుక్కలదుప్పిలు, జింకల సంరక్షణకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. అసలు జిల్లాలో అరుదైన పక్షులు, జంతువులు ఎన్ని ఉన్నాయో గణన చేయ లేని స్థితిలో అటవీశాఖ యంత్రాంగం ఉంది.

అవగాహన కల్పిస్తున్నాం..

జిల్లాలో వన్యప్రాణుల కదలికపై దృష్టిపెట్టాం. ప్రజలకు కూడా అవగాహన కల్పి స్తున్నాం. ఎక్కడైనా అటవీ జంతువులు, పక్షులు కనిపిస్తే సమాచారమందించాలి. అనుకోకుండా ఏదైనా సంఘటన జరిగితే గాయపడిన వారిని ఆసుప త్రులకు తరలించేందుకు అటవీశాఖ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

-నిషాకుమారి, జిల్లా అటవీశాఖ అధికారి

కొండపల్లి జీడితోటల్లో ఎలుగులు

● భయాందోళనతో పరుగులు తీసిన రైతులు
● అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక


కొండపల్లి పాఠశాల వద్ద విద్యార్థులతో మాట్లాడుతున్న అటవీ శాఖాధికారులు



వజ్రపుకొత్తూరు, ఫిబ్రవరి 8: వజ్రపు కొత్తూరు మండలం కొండపల్లి జీడితోటల్లో గురు వారం ఉదయం మూడు ఎలుగుబంట్లు సంచ రించాయి. ఆ సమయంలో తోటల్లో రైతులు పని చేసు కుంటు న్నారు. కొందారు ఎలుగుబంట్లను చూడగానే గట్టిగా కేకలు వేశారు. దీం తో మిగతా రైతులు భయాందోళనతో గ్రామంలోకి పరుగులు తీశారు. ఎవరి కీ ఏ ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. కానీ ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు హడలిపోతున్నారు.

● బుధవారం కొండపల్లి పాఠశాల వద్ద కూడా ఎలుగుబంటి సంచరించడంతో విద్యార్థులు భయాందోళన చెందారు. ఎలుగుబంట్ల బారి నుంచి రక్షణ కల్పించాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు. గురువారం అటవీశాఖ అధికారి భాస్కర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి కొండపల్లి పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యా యులతో మాట్లాడారు. ఎలుగుబంట్లు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ.. అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించారు. ఎలుగుబంట్లపై రాళ్లు, కర్రలు వంటి విసరరాదని, ఒంటరిగా తోట లకు వెళ్లవద్దని సూచించారు. అక్కుపల్లి, బైపల్లి, చినవంక, బాతుపురం జంక్షన్‌లలో సూచనల ఫ్లెక్సీ లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అటవీశాఖా ధికారులు పోలయ్య, రాజు, సంతోష్ ఉన్నారు.

సాధారణ ఎన్నికలకు సమాయత్తం

● రాజకీయ పార్టీల సహకారం అవసరం
● కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్


మాట్లాడుతున్న కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్

కలెక్టరేట్, ఫిబ్రవరి 8: ప్రశాంతంగా, పారదర్శకంగా సాధా రణ ఎన్నికలు నిర్వహించేందుకు సమాయత్తం కావాలని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరమని స్పష్టం చేశారు. గురువారం కలెక్ట రేట్‌లో రాజకీయపార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశమ య్యారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం సన్నద్ధతను తెలి పేందుకు ప్రతీవారం ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. 'జిల్లాలో ఎక్కడా రీ పోలింగ్ జరగకపోవడం. ఓటింగ్ శాతాన్ని పెంచడం మా ప్రధాన లక్ష్యాలు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాం. వెబ్ కాస్టింగ్, పటి ష్టమైన బందోబస్తు ఏర్పాటుకు ప్రణాళికలను సిద్ధం చేశాం. స్ట్రాంగ్‌రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేశాం. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదు పాయాల కల్పన పనులను దాదాపు పూర్తి చేశాం. నామినేషన్ల చివరిరోజు వరకు ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉంది. ఎటువంటి ఫిర్యాదులు, సలహాలైనా 1950 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయొచ్చు. ఫారం-7 దాఖలు విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన ఇద్దరిపై జిల్లాలో క్రిమినల్ కేసులు నమోదు చేశాం. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వ్యక్తులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం. తుది ఓటరు జాబితా ప్రకటన తరువాత 0.1 శాతం మించి ఓటర్లను తొలగించడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఎవరూ అపోహ పడాల్సిన అవసరం లేదు. గడిచిన వారం రోజుల్లో మార్పులు, చేర్పులు ఇతర సవరణల కోసం 11,536 మంది దరఖాస్తు చేసుకున్నారు. వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామ'ని కలెక్టర్ తెలిపారు. జేసీ ఎంనవీన్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లో ఒక నోడల్ అధికారి ఆధ్వర్యంలో నలుగురు ప్రత్యేక అధికారులతో మొత్తం 13మంది సప్లిమెంటరీ జాబితా కోసం పనిచేస్తున్నారని తెలిపారు. వీటిని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేస్తామన్నారు. సమావేశంలో డీఆర్వో రామ్మోహన్‌రావు, పీఎం జే బాబు(టీడీపీ), రౌతు శంకరరావు(వైసీపీ), మల్లి బాబు(కాంగ్రెస్), సోమే శ్వరరావు(బీఎస్పీ), సురేష్‌సింగ్ బాబు(బీజేపీ) పాల్గొన్నారు.

ఒడిశాలో ఒకటి.. ఆంధ్రాలో మరొకటి!

ఒడిశా రాష్ట్రం గుసానిబ్లాక్‌లోని నరహరి పురం గ్రామానికి చెందిన పోలాకి సాయి ప్రసన్నకు అటు ఒడిశాలోనూ ఇటు ఆంధ్రాలోనూ ఓటు హక్కు ఉంది. ఒడిశాలోని ఓటరు జాబితాలో సీరియల్ నెంబర్ 281. మెళియాపుట్టి మండలం పెద్దలక్ష్మీపురంలోని ఓటరు జాబితాలో 21 నెంబర్‌పై ఆయనకు ఓటు నమోదై ఉంది.

ఒడిశా రాష్ట్రంలో నరహరిపురానికి చెందిన పోలాకి దూదెమ్మ కూడా రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు నమోదైంది. ఒడిశా ఓటర్ల జాబితాలో 282లో ఆమె పేరు ఉంది. ఇక్కడ మెళియాపుట్టి మండలం పెద్దలక్ష్మీపురంలోని ఓటర్ల జాబితాలో 748 నెంబరులో ఆమె పేరు నమోదైంది.

● పాతపట్నం నియోజకవర్గంలో తొలగించని బోగస్ ఓట్లు

(మెళియాపుట్టి)

...ఇలా పెద్దలక్ష్మీపురంలో ఇతర గ్రామాలకు చెందినవారి ఓట్లు 40 ఉన్నట్టు ఫిర్యాదు చేసినా అధికారులు తొలగించక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాతపట్నం నియోజకవర్గంలో బోగస్ ఓట్లు అధికంగా ఉన్నాయని ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. ఒడిశా సరిహద్దు కావడంతో.. వైసీపీ నేతలు దొంగ ఓట్లు నమోదు చేయిం చారనే విమర్శలు ఉన్నాయి. ఒడిశా రాష్ట్రా నికి చెందిన కవిటడా, నీలాపురం, నరహ రిపురం, బిపుసోలా తదితర గ్రామాలకు చెందిన వ్యక్తుల పేర్లను.. ఆంధ్రా ఓటర్ల జాబితాలో కూడా చేర్చినట్టు తెలుస్తోంది. ఓటర్ల జాబితాలో రెండుసార్లు సవరణ చేసినా ఫలితం లేదు. నియోజకవర్గంలోని పాతప ట్నం, కొత్తూరు, మెళియాపుట్టి మండలాల్లో ఓటర్ల జాబితాల్లో అధికంగా ఒడిశాకు చెం దినవారిని చేర్చారు. బోగస్ ఓట్లు తొలగించా లని అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందిం చడం లేదని పెద్దలక్ష్మీపురం మాజీ సర్పంచ్ బూర్లె లలితకుమారి తెలిపారు. అలాగే నందిగాం మండలం నౌగాం గ్రామస్థులు కూడా తమ ఓటర్ల జాబితాలో ఇతరులను చేర్చారని ఫిర్యాదు చేసినా ఇంతవరకూ తొల గించలేదని ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్ప టికైనా స్పందించి బోగస్ ఓట్లు తొలగించాలని కోరుతున్నారు.


రెండు రాష్ట్రాల్లోనూ ఓట్ల నమోదు ఇలా..


సారవకోట మండలంలోని అద్దపనసలో మాట్లాడుతున్న రమణమూర్తి


వజ్రపుకొత్తూరు: మాట్లాడుతున్న గౌతు శిరీష


పాతపట్నం: మాట్లాడుతున్న కలమట వెంకటరమణమూర్తి

అరాచక ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి

● తెలుగుదేశం పార్టీ నాయకుల పిలుపు

అరాచక ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం జిల్లాలోని పల్లె పల్లెకు టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. పలుచోట్ల క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు.

చంద్రబాబుతోనే అన్నివర్గాలకూ న్యాయం : శిరీష

వజ్రపుకొత్తూరు: చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిఅయితేనే రాష్ట్రంలో అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష తెలిపారు.గురువారం మండలంలోని అనంతగిరి పంచాయతీలో పల్లెపల్లెకు టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సూరాడ మోహనరావు, దువ్వాడ హేంబాబుచౌదరి, కణితి సురేష్, బుల్లోజు శశిభూషన్, పోతనపల్లి సాంబమూర్తి, అర్సవెల్లి ఉమామహేశ్వరరావు, మరడ దుర్యోధనరెడ్డి, ఉంగ భుజంగరావు, నీలపు కృష్ణారావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కాశీబుగ్గ: రానున్న ఎన్నికల్లో అరాచక ప్రభుత్వాన్ని తరివి కొట్టాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పిలుపునిచ్చారు. గురువారం పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీ పరిధిలోగల 7,12వ వార్డుల్లో పల్లె పల్లెకు టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబురావు, పట్టణాధ్యక్షుడు బడ్డ నాగరాజు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్, గాలి కృష్ణారావు, సప్ప నవీన్, కొండేనర్సింహులు, జోడమల్లేసు, యుగంధర్, వాసుదేవ్, దుర్యోధన, షణ్ముఖరావు పాల్గొన్నారు.

లోకేశ్ సభను విజయవంతం చేయాలి: బగ్గు

సారవకోట(జలుమూరు): నరసన్నపేటలో ఈనెల 12న జరిగే లోకేశ్ ఎన్నికల శంఖారావం సభను విజయవంతంచేయాలని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. గురువారం సారవకోట మండలంలోని అద్దపనస టీడీపీ కార్యాలయంలో క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికారప్రతినిధి ధర్మాన తేజకుమార్,పార్టీ మండలాధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, వెలమల రాజేంద్రనాయుడు, బగ్గు గోవిందరావు, ఇనై నాగరాజు, పట్టు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

● **పోలాకి:** టీడీపీ హయాంలోనే తీరప్రాంతం అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి తెలిపారు. బెలమర జంక్షన్ నుంచి సొండిపేట, దండులక్ష్మీపురం, కొత్తరేవు, గుల్లవానిపేట, కంబాలవానిపేట, గుప్పెడుపేట మత్స్యకారగ్రామాల రహదారులు అభివృద్ధిచెందాయని తెలిపారు. తీరప్రాంతా గ్రామాల్లో బాబుష్యూరిటీ. -భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోభాస్కరరావు, కోనేటి మోహనరావు, అర్జాలవిష్ణు, రాజేశ్వరి, రామారావు, ఎంపీటీసీ తవిటమ్మ పాల్గొన్నారు.

పాతపట్నంలో ఎన్నికల శంఖారావం: కలమట

పాతపట్నం: పాతపట్నం ఈనెల 13న టీడీపీ జాతీయకార్యదర్శి నారా లోకేశ్ రానున్నట్లు మాజీఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి తెలిపారు. పాతపట్నంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాతపట్నంలో ఎన్నికల శంఖారావం పూరించనున్నట్లు తెలిపారు.

ఓటరు జాబితాలో తప్పులు

ఓటరు జాబితాలో తప్పులు పలుసందేహాలకు తావిస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి తెలిపారు. పాతపట్నం తహసీల్దార్‌కార్యాలయంలో జడ్పీసీఈవో, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వరను కలిశారు. ఈసందర్భంగా తుది ఓటరు జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈసందర్భంగా మాట్లాడుతూ కొందరికి ఒడిశాతోపాటుఆంధ్రాలోనూ ఓట్లు ఉన్నాయని తెలిపారు.

జగన్‌కు సాగనంపాలి

కోటబొమ్మాళి: రానున్నఎన్నికల్లో సీఎంజగన్‌కు సాగనంపాలని టీడీపీ మండలాధ్యక్షుడు బోయిన రమేష్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీలు వెలమలవిజయలక్ష్మి, తర్ర రామకృష్ణ పిలుపునిచ్చారు. కొత్తపేట, సరియాపల్లి తదితర గ్రామాల్లో జనసేన నాయకుడు పల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. కార్యక్రమంల నాయకులు పూజారి శైలజ, బాడాన రమణమ్మ,వానలక్ష్మి, సింహాద్రి, బెండిఅన్నపూర్ణ, నర్సింగరావు,నంబాళ్ళ శ్రీనివాస్, కర్రి అప్పారావు, శ్రీనివాసరావు, నాని పాల్గొన్నారు.

దొంగ ఓట్లు తొలగించాలి

మెళియాపుట్టి: దొంగఓట్లు గుర్తించి జాబితాల నుంచి తొలగించాలని టీడీపీ నాయకులు డిమాండ్‌చేశారు. పెద్దలక్ష్మీపురంలో టీడీపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో దొంగఓట్లతో గెలుపొందారని ఆరోపించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాస్కర్‌గౌడ్, వసంత్, శ్రీధర్, బి.లలితకుమారి, పరమేష్‌రెడ్డి పాల్గొన్నారు.


మెళియాపుట్టి: ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు


కోటబొమ్మాళి: మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

జనసేన-టీడీపీకి పట్టంకట్టాలి

టెక్కలి: జనసేన, టీడీపీ ఉమ్మడి కూటమికి పట్టం కట్టాలని జనసేన నాయకులు పిలుపునిచ్చారు. గురువారం టెక్కలిలో జనసేన నాయకులు జనసేన ఎన్నికల గుర్తు గాజుగ్లాసుపై ప్రజలకు అవగాహన కల్పించారు. భవన నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలీలకు గాజుగ్లాసుతో టీలు ఇచ్చి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కూరాకుల యాదవ్, మెట్ట అవినాష్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌కు అగచాట్లు


నరసన్నపేట సచివాలయం-1లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌కు పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు

నరసన్నపేట: నరసన్నపేట పంచాయతీలో సచివాలయం -1 పరిధిలోగల లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిణీచేసిన ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సాంకేతిపరమైన సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో లబ్ధిదారులు అగచాట్లకు గురవుతున్నారు. ఈ మేరకు గురువారం రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన లబ్ధిదారులు సాంకేతికపరమైన ఇబ్బందులు తలెత్త డంతో కార్యాలయంలో గంటలకొద్దీ నిరీక్షించాల్సివచ్చింది. కాగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కొంతమేరకు ఆలస్యం జరుగుతుందని వీఆర్వో తాతబాబు ఆంధ్రజ్యోతికి తెలిపారు.

స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయండి

వజ్రపుకొత్తూరు: సచివాలయాల్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని తహసీల్దార్ మామిడిపల్లి సురేష్ కోరారు. గురువారం గురుడుభద్ర, చీపురుపల్లి సచివాల యాల్లో ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పరిశీలించారు. కార్యక్రమంలో డీటీ వి.గిరిరాజు,ఆర్ఐ పవిత్ర, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు జి.వెంకటరావు, సచివాలయ కార్యదర్శి మోహనరావు పాల్గొన్నారు.

శాశ్వత వలస ఓటర్లను తొలగించాలి: సబ్‌కలెక్టర్

నందిగాం: ఓటర్ల జాబితాలో ఉన్న శాశ్వత వలస, మృతిచెందిన ఓటర్లను తొలగించాలని టెక్కలి సబ్‌కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్‌కమర్ ఆదేశించారు. శుక్రవారం నందిగాం ఉన్నతపాఠశాల పోలింగ్ కేంద్రం పరిశీలించారు.ఈసందర్భంగా బీఎల్వోలతో మాట్లాడారు. తహసీల్దార్ వి.పద్మావతికి పలు అంశాలకు సంబంధించిన వివరాలు నివేదించాలని సూచించారు. ఆయన వెంట డీటీ ఎం.భాగ్యలక్ష్మి, ఆర్ఐ కిరణ్ ఉన్నారు.

సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు స్థల పరిశీలన

టెక్కలి రూరల్: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు సమస్యలపై సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సైకిల్‌స్టాండ్‌తోపాటు సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు పరిశీలించారు. ప్రిన్సిపాల్ గోవిందమ్మతో పలు అంశాలపై మాట్లాడారు.

సమస్యలు పరిష్కరించాలి

మందస: తమసమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయులు కోరారు. గురువారం మందసలో ఎంఈవోలు లక్ష్మీనారాయణ, భాస్కరరావుకు ఏపీటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, గవ్వ భీమారావు, సుందరరావు, ఎస్.కరుణాకర్, వినతిపత్రం అందజేశారు. ఇటీవల మృతిచెందిన ఉపాధ్యాయుల బకాయిలు అందజేయాలని కోరారు.

వసతిగృహాల పరిశీలన

నరసన్నపేట: స్థానిక సాంఘికసంక్షేమ, బీసీ సంక్షేమ శాఖ వసతిగృహాలను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా బాలికల హక్కులను వివరించారు అలాగే స్థానిక సబ్‌జైలును కూడా పరిశీలించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి టి.త్రినాథరావు, హెచ్‌డబ్ల్యూవో టి.సూర్యప్రభ పాల్గొన్నారు.

ఉపాధి పథకం ఈసీగా ధర్మారావు

సంతబొమ్మాళి: ఉపాధిహామీ పథకం మండల ఈసీగా ఉప్పాడ ధర్మారావును నియమిస్తూ జిల్లా డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు ఆదేశాలు జారీచేశారు. గతంలో ఈసీగా పనిచేసిన మునీంద్ర పోలాకి మండలానికి బదిలీపై వెళ్లడంతో కోటబొమ్మాళిలో పనిచేస్తున్న సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ పి.దామోదరరావు ఇక్కడ ఈసీగా నియమించారు. ఆయన్ను విధుల్లోకి ఎంపీపీ చేర్చుకోలేదు. ఇక్కడ పనిచేస్తున్న సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ ఉప్పాడ ధర్మారావును ఈసీగా నియమించాలని ఎంపీపీ వర్గం పట్టుపట్టింది. దీంతో ఇటీవల టెక్కలి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్‌కు ఈసీగా దామోదరరావును విధుల్లోకి జాయిన్ చేసుకోకపోవడంపై ఆర్‌హెచ్‌పురం సర్పంచ్ యెన్ని మన్మథరావు ఫిర్యాదు చేశారు. ఎంపీపీ తీరుపై మన్మథరావు ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో ఆంధ్రజ్యోతిలో ఈనెల నాలుగో తేదీన ఈసీ నియామకంలో వైసీపీలో ఆధిపత్యపోరుఅన్న శీర్షికన వార్త ప్రచురితమైనవిషయం విదితమే.తాజాగా ఈసీగా ధర్మారావును నియమిస్తూ పీడీ ఆదేశాలు జారీ చేశారు.

సత్తాచాటిన పలాస విద్యార్థులు

పలాస: పలాస ప్రభుత్వ పాఠశాల విదార్థులు టెన్నికాయిట్ పోటీల్లో సత్తాచాటారు.ఈ మేరకు జంగారెడ్డిగూడెంలో జరిగిన పోటీల్లో టీమ్ చాంపియన్‌షిప్ విభాగంలో పదోతరగతి విద్యార్థులు బి.సిద్ధార్థ, తెలుకల గణేష్ ప్రథ మ, ద్వితీయ, తొమ్మిదో విద్యార్థిని వరలక్ష్మి నాలుగో స్థానం సాధించారు. దీంతో గురువారం విద్యార్థులను, పీఈటీ పి.తవిటయ్యను ఉపాధ్యాయులు, హెచ్ఎం డి.దాశరథి అభినందించారు.

కరాటే పోటీల్లో..

హిరమండలం: హిరమండలానికి చెందిన నలుగురు విద్యార్థులు ఈనెల 4,5 తేదీల్లో విశాఖరాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన యునైటెడ్ షోటు ఖాన్ కరాటే డు ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలో సత్తాచాటారు.జ్యోతిక్‌సాయి బంగారు, మోక్షజ్ఞ, మోహిత్, లాస్విన్ కాంస్య పతకాలు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.

108 సేవలు మెరుగుపరచాలి

హరిపురం: 108 సేవలను మరింత మెరుగుపరచాలని డివిజనల్ ఆపరేషన్ అధికారి జి.జగన్నాథరావు సూచించారు. గురువారం మందస మండలంలోని హరిపురం సీహెచ్‌సీ ఆవరణలోని 108 కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులు, డ్యూటీ చార్ట్‌ను, పరికరాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బంది మురళీమోహన్, మోహనరావు పాల్గొన్నారు.

మహిళలు సాధికారిత సాధించాలి

పలాస: సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలు రూపు మాపి మహిళా సాధికారిత సాధించాలని వక్తలు పిలుపునిచ్చారు. గురువారం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వైద్యారోగ్యశాఖ, గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ, చైల్డ్‌లైన్, కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థి నులకు బాల్యవివాహాలు కలిగే అనర్థాలు, సమాజంలో మహిళలు ఏ విధంగా అభివృద్ధిలో ముందుకువెళ్లాలో అన్న అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బి.గోపాల్, ప్రిన్సిపాల్ బి.వెంకట మోహన్, సూర్యకళ, సీతాదేవి, ఎన్ఎస్ఎస్ పీఓలో కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, పాపారావు, ప్రసాదరావు పాల్గొన్నారు.

ఆటో బోల్తాపడి ఇద్దరికి గాయాలు

టెక్కలి రూరల్: స్థానిక జగతిమెట్ట సమీపంలో గురువారం ఆటో బోల్తా పడిన ఘటనలో కోటబొమ్మాళి మండలంలోని బలరాంపురానికి చెందిన కె.సోమేశ్వరరావు, కె.ప్రసాద్ గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు... బలరాంపురం నుంచి ఇద్దరు ఆటోపై టెక్కలి వస్తున్నారు. జగతిమెట్ట కూడలి సమీపంలో ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి పంటపొలాల్లోకి దూసుకువెళ్లి బోల్తా పడింది.దీంతో క్షతగాత్రులను నేషనల్ హైవే అంబులెన్స్ సిబ్బంది చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. సోమేశ్వరరావు తీవ్రంగా గాయపడడంతో మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తరలించగా ప్రసాద్‌కు టెక్కలిలో చికిత్స అందిస్తున్నారు. కాగా ఘటనపై కేసు నమోదు చేసినట్లు టెక్కలి పోలీసులు తెలిపారు.

న్యాయం జరగకపోతే తిరుగుబాటు

● *వంశధార నిర్వాసితులపై తప్పుడు ప్రచారం*

● *మెట్టూరు వైసీపీ (ఇరపాడు) సర్పంచ్ కొయిలాపు శ్రీనివాస్*

కొత్తూరు: వంశధార నిర్వాసితులకు న్యాయం జరగకపోతే తిరుగుబాటు ఖాయమని వైసీపీ మెట్టూరు(ఇరపాడు) సర్పంచ్ కొయిలాపు శ్రీనివాస్ స్పష్టంచేశారు. గురువారం మెట్టూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వంశధార నిర్వాసితులకు న్యాయం జరిగిందని ఎమ్మెల్యే రెడ్డిశాంతి,వారి అనుచరులు తప్పుడుప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 2019ఎన్నికలకు ముందు నిర్వాసితులకు 2013చట్టం ప్రకారం న్యాయంచేస్తామని జగన్మోహన్‌రెడ్డి వాగ్దానంచేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఈ చట్టం అమలు చేయలేదని ఆరోపించారు. రూ.216 కోట్లు అదనపు ప్యాకేజీ మంజూరు చేశారన్నారు. పలు దఫాలుగా ప్యాకేజీ మంజూరుచేసినా చాలామందికి ప్యాకేజీ అందలేదని విమర్శించారు. రెడ్డిశాంతి అబద్ధపు వ్యాఖ్యలు చేయడం సరికాదని హితవుపలికారు.

విద్యార్థుల అభ్యసనా సామర్థ్యం పరిశీలన

నరసన్నపేట: చెన్నాపురం ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాశాఖ కమిటీ సభ్యులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యం, రికార్డులు నిర్వహణ, ఎండీఎం, ఉపాధ్యాయులు బోధన, నోట్‌పుస్తకాలు, వర్క్‌బుక్స్ తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు, సీఆర్పీలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'పది' పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు: ఆర్జేడీ

సారవకోట(జలుమూరు) పదోతరగతి పరీక్షల నిర్వహణకు అన్నిఏర్పాట్లు చేశామని సెకండరీ విద్యఆర్జేడీ ఎం.జ్యోతికుమారి తెలిపారు. గురువారం సార వకోట మండలంలోని బుడితి ఉన్నతపాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహా న్ని ఆవిష్కరించి, ఆర్ట్‌గ్యాలరీ గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వరరావు, డిప్యూటీ డీఈవో విజయకుమారి,హెచ్ఎం మాధవరావు, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు రవికుమార్ పాల్గొన్నారు.

సమాజ హితానికి పాటుపడాలి: డీఈవో

టెక్కలి: ప్రతివ్యక్తి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజహితానికి పాటుపడాలని డీఈవో కె.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో యూనిసెఫ్, సమగ్రశిక్ష అభియాన్, ఎస్ఈఆర్‌టీ, ఐతమ్, విజ్ఞాన్ ఆశ్రమల సహకారంతో విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లాలోన్ని 23 అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ద్వారా హాజరైన 50 సైన్స్ ప్రాజెక్ట్‌లపై ఇన్నోవేషన్ ఛాలెంజస్ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కుమారస్వామి, యూనిసెఫ్ రాష్ట్ర ప్రతినిధి టి.సుదర్శనరావు, డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, ఉపవిద్యాశాఖాధికారి ఆర్.విజ యకుమారి, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, డీన్ డాక్టర్ సతీష్, హెచ్‌వోడీ డాక్టర్ దినాకర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రఘువీర్, సాక్ ఇన్‌చార్జి సురేష్‌కుమార్, ఆటోమొబైల్ క్లబ్ ఇన్‌చార్జ్ వంశీనారాయణ పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

కాశీబుగ: మునిసిపాలిటీ పరిధిలో గల తాళభద్రకు చెందిన పాలిన ఆదినారాయణ అనారోగ్యంతో స్థానిక ఆసుప త్రిలో చికిత్స పొందుతుండడంతో గురువారం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పరామర్శించారు. ఆమె వెంట లొడగల కామేశ్వరరావు యాదవ్, కొండే నర్సింహులు ఉన్నారు.

ఎరువుల షాపుల్లో అధిక నిల్వలు ఉంటే చర్యలు

నరసన్నపేట: ఎరువుల షాపుల్లో అధికనిల్వలు ఉంటే చర్యలు తీసుకుంటామని ఏవో సునీత హెచ్చరించారు. గురువారం నరసన్నపేటలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయాధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఎరువులు విక్రయించే సమయంలో రైతులకు బిల్లులు ఇవ్వాలని, స్టాక్ బుక్‌లో నమోదు చేయాలని, కాలం చెల్లిన పురుగుమందులు విక్రయాలు చేస్తే వ్యాపారులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఏఈవోలు పాల్గొన్నారు.

29లోగా దుకాణాలకు అనుమతి పొందాలి

హిరమండలం: హిరమండలం, కొత్తూరు, పాతపట్నంలోని దుకాణదారులు, వ్యాపార సంస్థల నిర్వాహకులు విధిగా ఈనెల 29లోగా కార్మికశాఖ నుంచి అనుమతి పొందాలని సహాయ కార్మికాధికారి వైశైలేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు వ్యాపారులు తమ దుకాణాలకు సచివాలయాలు, మీసేవా కేంద్రాల్లో తగిన పత్రాలు సమర్పించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్‌పొందిన వారు తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని కోరారు.

దొర ఆశయ సాధనకు కృషి చేయాలి: శిరీష

కాశీబుగ్గ: మాజీ ఎంపీ హనుమంతు అప్పయ్యదొర ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వజ్జబాబురావు పిలుపునిచ్చారు. అప్పయ్యదొర జయంతి పురస్కరించుకుని గురువారం కాశీబుగ్గలోని దొరమార్గ్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మునిసిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, హనుమంతు విజయ్‌కుమార్ దొర(చిట్టి),హనుమంతు వెంకటరావు, రంగారావు, రామ్మోహన్ దొర, మురళీమోహన్, హేమబాబు చౌదరి నివాళులర్పించారు.కార్యక్రమంలో వరిశబాలకృష్ణ, సురేష్‌బాబు,ఎంఎన్‌మూర్తి,సింహచలం,బల్ల శ్రీను, సంతోష్, వీర్రాజు, బడ్డ నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

● **నందిగాం:** నందిగాంలో అప్పయ్యదొర విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి, జె.జయరాం, ఎ.శ్రీనివాసులు, కె.నారాయణమూర్తి, ఎ.విష్ణు, ఎస్.బైరాగి పాల్గొన్నారు.

క్రీడా మైదానానికి లైట్లు వితరణ

హరిపురం: మందస మండలంలోని పెద్ద కేసుపురం క్రీడా మైదానానికి ఎల్‌ఈడీ లైట్లను గాయిత్రీ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బీజేపీజిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ల కన్నారావు వితరణగా ఇచ్చారు. ఈ మేరకు గురువారం వివేకనందా యువజన సేవా సంఘం సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మార్పు వెంకటేశం, కొంచాడ సురేష్ కుమార్, ఖగేశ్వరరావు, పులారి మోహనరావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

మందసలో ఆంజనేయ ఆలయ వార్షికోత్సవం

మందస: మందసలో ఆంజనేయస్వామి ఆలయ నాలుగో వార్షికోత్సవ గురువారం నిర్వహించారు. ఉదయం పాలాభిషేకం, దీపారాధన, పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం పురవీధుల్లో ఆంజనేయుడికి తిరువీధి కార్యక్రమం చేపట్టారు. మూలిపాడికి చెందని జ్యోతుల్ల కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

కళలతో సంప్రదాయాలకు ప్రాధాన్యం

ఎల్.ఎన్.పేట: సమాజంలోకళలతోనే సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యం లభిస్తుందని దివ్యాంగుల ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు మన్మథకుమార్‌మిశ్రో తెలిపారు. గురువారం లక్ష్మీనర్సుపేటలోగల జగన్నాథస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోలాటంపై శిక్షణనిర్వహించారు. కార్యక్రమంలో కోలాటం శిక్షణ గురువు ఊర్మిళాపట్నాయక్, ఉపసర్పంచ్ అశోక్‌పాణిగ్రాహి, వి.ఫకీరు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.50 వేలు బహూకరణ

ఎల్.ఎన్.పేట: మెళియాపుట్టి మండలంలోని రట్టిలో గల రాధాకృష్ణ ఆలయ నిర్మాణానికి లక్ష్మీనర్సుపేటకు చెందిన ఒడియా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర చైర్మన్ శివాజీ పాణిగ్రాహి గురువారం రూ.50 వేలు బహూకరించారు. ఈ మేరకు రాధాకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు వసంతపాణిగ్రాహి, కమలోచనపాణిగ్రాహి, భీమ్‌సేన్‌పాణిగ్రాహిలకు అందజేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి: పీవో

కొత్తూరు: పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఐటీడీఏ పీవో కల్పనాకుమారి పిలుపునిచ్చారు.గురువారం కొత్తూరులో నిర్వహిస్తున్న భామిని ఏకలవ్య పాఠశాల మోడల్ పాఠశాలను పరిశీలించారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

గూడెంలో బీఎస్ఎఫ్ జవాన్ అంత్యక్రియలు

టెక్కలి రూరల్: గూడెంలో బీఎస్ఎఫ్ జవాన్ పిట్ట రాము అంత్యక్రియలు గురువారం నిర్వహించారు. గూడెం గ్రామానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ పిట్ట రాము పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాసమీపంలోని రైల్వే ట్రాక్‌పై అనుమానాస్పదస్థితిలో బుధవారం మృతిచెందినట్లు గుర్తించిన విషయం విదితమే గురువారం సాయంత్రం మృతదేహం గ్రామానికి చేరుకుంది. బీఎస్ఎఫ్ కమాండో ప్రత్యేకవాహనంలో జవాన్‌మృతదేహాన్నితీసుకువచ్చారు. రాము మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.కుటుంబసభ్యులు రోదనలు మిన్నంటాయి. అనంతరం అధికారులు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

కార్పొరేట్ మోజులో పడొద్దు: ప్రిన్సిపాల్

జలుమూరు: కార్పొరేట్ కళాశాలల మోజులో పడి ఒత్తిడికి లోను కావద్దని జలుమూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.వేణుగోపాలరావు కోరారు. గురువారం జలుమూరు ప్రభుత్వోన్నత పాఠశాలలో ఇంటర్ అడ్మిషన్లకోసం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ప్రభుత్వకళాశాలలో చదవడం వల్ల ఉన్నతమైన భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చన్నారు. బట్టీ పద్ధతి కాకుండా కార్యాచరణ విధానంలో బోధించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో అధ్యాపకులు నిరంజన్, భీమారావు, సురేష్ పాల్గొన్నారు.



దుప్పలవలసలోని అంబేడ్కర్ గురుకులం

ఉత్తమ బోధనకు కేరాఫ్ అంబేడ్కర్ గురుకులం

● వచ్చే నెల 10న ప్రవేశానికి పరీక్ష ● ఈ నెల 23 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

ఎచ్చెర్ల: సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాలు ఉత్తమ బోధనకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నాయి. ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశ పరీక్షను వేర్వేరుగా మార్చి నెల 10న నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో ఈ నెల 23వ తేదీ వరకు దరఖాస్తులను చేసుకోవచ్చు.

ఆంగ్ల మాధ్యమంలో బోధన, దీటైన శిక్షణ ఇచ్చి ఉన్నతంగా తీర్చిదిద్దుతారు. ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తారు. ఉత్తమ సంస్కృతి, విలువలు పెంపొందించడం, వ్యక్తిత్వ వికాసం, క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులను ఉత్తేజ పర్చడం, పర్యావరణంపై అవగాహన, వ్యాయామంలో శిక్షణ ఇస్తారు. అలాగే విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేలా తరగతుల నిర్వహణ, కొన్ని కళాశాలల్లో కరాటే శిక్షణ, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, గీతాలాపన, చిత్రలేఖనం, సాంఘిక నాటకాలు, శాస్త్రీయ నృత్యాల్లో తర్ఫీదునిస్తారు. అధునాతన శాస్త్ర సాంకేతిక పరిశోధనల దిశగా ప్రోత్సాహిస్తారు. ఇంటర్మీడియట్‌తో పాటు నీట్, జేఈఈ, ఏపీఈఏపీ సెట్‌లకు నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ, నవీన సాంకేతికతను వినియోగించి డిజిటల్ బోధన, వర్చువల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ బోధన ఉంటుంది. ఐదో తరగతి విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే మెరుగైన బోధన అందిస్తారు.

జిల్లాలో గురుకులాల వివరాలు..

జిల్లాలో దుప్పలవలస, కొల్లివలస, కంచిలిలో బాలురు గురుకులాల్లో ఎంపీసీ, బైపీసీ కోర్సులు ఉన్నాయి. బాలికలకు సంబంధించి ఎచ్చెర్ల, పెద్దపాడు, నందిగాం, మందస, పాతపట్నం గురుకులాలు ఉన్నాయి. ఇందులో నందిగాంలో ఎంఈసీ, సీఈసీ గ్రూపులు ఉండగా, మిగిలిన అన్ని గురుకులాల్లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు ఉన్నాయి. ఒక్కో గ్రూపులో 40 వంతున సీట్లు ఉన్నాయి. తామరాపల్లిలో కేవలం ఇంటర్ తరగతులను మాత్రమే నిర్వహిస్తారు. ప్రతి గురుకులంలో ఐదో తరగతిలో 80 సీట్లు ఉంటాయి.

ప్రవేశ పరీక్ష ఇలా..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల కళాశాలల్లో ప్రవేశానికి వచ్చే నెల 10న తేదీన పరీక్ష నిర్వహిస్తారు. ప్రతి గురుకులంలో ప్రవేశ పరీక్ష జరుగనుంది. వచ్చే నెల 10వ తేదీన ఉదయం 10 నుంచి 12 గంటలకు ఐదో తరగతిలో ప్రవేశానికి, అదే రోజు మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల మధ్య ఇంటర్‌లో ప్రవేశానికి పరీక్ష జరుగుతుంది. విద్యార్థులు దరఖాస్తులో ఇచ్చిన ఆప్షన్, ప్రవేశ పరీక్షల్లో వచ్చిన మార్కులు, రిజర్వేషన్లను పరిశీలించి సీట్లు కేటాయిస్తారు. ఇంటర్‌లో ప్రవేశానికి ప్రభుత్వ పాఠశాల లేదా గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదో తరగతి చదివి ఉత్తీర్ణులై, 2024 ఆగస్టు 1 నాటికి వయసు 17 ఏళ్ల లోపు ఉండాలి. ఐదో తరగతిలో ప్రవేశానికి 2011 సెప్టెంబరు 1 నుంచి 2015 ఆగస్టు 31వ తేదీ లోగా జన్మించి ఉండాలి. 2022-23, 2023-24 సంవత్సరాల్లో నిరవధికంగా ప్రభుత్వ, గుర్తింపు పొందిన పాఠశాల్లో వరుసగా 3,4 తరగతులు చదివి ఉండాలి. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షకు మించకూడదు.

సద్వినియోగం చేసుకోవాలి...



ఈ గురుకులాల్లో ఉత్తమ బోధన, అత్యుత్తమ శిక్షణ ఉంటుంది. గతంలో ఈ కళాశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నతంగా స్థిరపడిన వారు ఎందరో ఉన్నారు. మెరుగైన బోధనతో పాటు నైతిక విలువలు, సంప్రదాయాలపై శిక్షణ ఇస్తాం. సంస్కృతి, క్రీడలకు ప్రాధాన్యం ఉంటుంది. ఏటా శతశాతం ఫలితాలు సాధిస్తున్నాం.

- డి.దేవేంద్రరావు, ప్రిన్సిపాల్,
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం దుప్పలవలస

కూతురిపై వికృత చేష్టలు

● తండ్రి అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

శ్రీకాకుళం క్రైం: ఓ తండ్రి కన్న కూతురిపై వికృత చేష్టలకు పాల్పడ్డాడు. దీంతో తల్లితో కలిసి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు తండ్రిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శ్రీకాకుళం మండలంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో దంపతులు నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె చిన్నప్పుడే మృతి చెందింది. రెండో కుమార్తె ఎనిమిదో తరగతి చదువుతోంది. బాలిక తల్లిదండ్రులు ఓ ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్నారు. గత నెలలో ఒక విషయంలో దంపతుల మధ్య గొడవ జరిగింది. అడ్డొచ్చిన కూతురి పట్ల తండ్రి అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో ఆదేరోజు రాత్రి తల్లి తన బంధువుల ఇంటికి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో కుమార్తె ఇటీవల రజస్వల కావడం, ఇంట్లో తల్లి లేకపోవడం చూసి తండ్రి బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించేవాడు. వెనకనుంచి వాటేసుకోవడం వంటి వికృత చేష్టలు చేస్తుండేవాడు. దీనిపై మూడు రోజుల కిందట కుమార్తెతో కలిసి తల్లి దిశ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. శ్రీకాకుళం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి తండ్రిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఆంజనేయస్వామి హుండీ చోరీ

ఆమదాలవలస: బొబ్బిలిపేట గ్రామంలోని అభయాంజనేయస్వామి ఆలయ హుండీ చోరికి గురైనట్టు సర్పంచ్ గొండు రమణమూర్తి తెలిపారు. ఏటా ఫిబ్రవరి చివరిలో హుండీ లెక్కింపు చేపట్టడం జరుగుతుందని, ఈ ఏడాది హుండీ లెక్కింపు జరగకముందే బుధవారం రాత్రి చోరీ జరిగిందన్నారు. ఈ ఘటనపై గురువారం పోలీసులకు తెలియజేసినట్టు సర్పంచ్ రమణమూర్తి తెలిపారు.

విదేశీ వలస కూలీల ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న వలస కూలీలు

ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచి గ్రామానికి చెందిన మల్లవరపు వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో ఇద్దరు కుమార్తెలు శరణ్య, లిఖిత అనాథలయ్యారు. వీరికి నాన్న కూడా లేకపోవడంతో వృద్ధురాలైన అమ్మమ్మ సంరక్షణలో పెరుగుతున్నారు. దీంతో ఈదుపురం గ్రామానికి చెందిన 2018-19లో ఇరాక్‌లోని పనిచేస్తున్నవారు రూ.42 వేలు, రష్యాలో ఉంటున్న వారు రూ.22వేలు మొత్తం రూ.64 వేలు అందించారు. ఈ మొత్తంలో రూ.60 వేలు పిల్లల పేరున పోస్టాఫీసులో ఫిక్సిడ్ డిపాజిట్ చేసి.. మిగిలిన రూ.4 వేలు ఖర్చులకు అందించారు.

రథసప్తమి ఏర్పాట్ల పరిశీలన



పరిశీలిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్

అరసవల్లి: ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 16న నిర్వహించనున్న రథసప్తమి ఏర్పాట్లను నగర కార్పొరేషన్ కమిషనర్ తమీమ్ అన్సారియా గురు వారం పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాలను, క్యూలైన్లను పరిశీలించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్య క్రమంలో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, మున్సిపల్ హెల్త్ అధికారి వెంకటరావు, ఆలయ ఈవో రమేష్ బాబు పాల్గొన్నారు. ● రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం గురువారం స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఈవో కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులు, పాలకమండలి సభ్యులతో సమావేశం నిర్వహించి రథసప్తమి సందర్భంగా బాలలకు, బాలింతలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఐసీడీఎస్ పీడీ బి.శాంతిశ్రీ, ఎంహెచ్‌వో వెంకటరావు, ఈవో రమేష్‌బాబు, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, సభ్యులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ సభ్యుల ప్రచారం

సరుబుజ్జిలి: మండల కేంద్రంలోని సరుబుజ్జిలి, పాలకొండ శ్రీకోటదుర్గ ఆటో యూనియన్ సభ్యులు పార్టీ గురువారం ప్రచారాన్ని చేపట్టారు. యూనియన్ అధ్యక్షుడు బసవ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మన ఆమదాలవలస మన రవన్న అంటూ టీడీపీ స్టిక్కర్లను మొబైల్ ఫోన్లపై అతికించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజారావు, మధు, భాస్కర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యాలయంలో మహాలింగార్చన

అరసవల్లి: ఆరోగ్యప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అనివెట్టి మండపంలో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో మాసశివరాత్రి మహాపర్వం శివ పంచాయతన సహిత మహాలింగార్చన నిర్వహించినట్టు ఆలయ ఈవో డీఎల్‌వీ రమేష్‌బాబు తెలిపారు. అలాగే శ్రీకాకుళం నగరానికి చెందిన వైద్యుడు దానేటి శ్రీధర్ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ.1,00,000 చెక్కును ఆలయ ఈవో డీఎల్‌వీ రమేష్‌బాబుకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి, జూనియర్ అసిస్టెంట్ బీఎస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

రెమ్యునరేషన్ తక్షణమే చెల్లించాలి

పొందూరు: గత ఏడాది 10వ తరగతి మూల్యాంకనంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు తక్షణమే రెమ్యునరేషన్ చెల్లించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూజారి హరిప్రసన్న, పేడాడ కృష్ణారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వారు విలేఖరులతో మాట్లాడారు. మూల్యాంకణ ప్రక్రియ పూర్తయి ఏడాది ముగుస్తున్నా ఇంతవరకు బయాలజీ, సోషల్ ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించకపోవడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారుల దృష్టిని ప్రశ్నిస్తే బిల్లులు పెట్టామని సీఎఫ్ఎంఎస్‌లో పెండింగ్ ఉన్నట్టు చూపిస్తోందని చెబుతున్నారన్నారు. తక్షణమే చెల్లింపులు చేపట్టకపోతే పోరాటం చేస్తామని హెచ్చరించారు.



కొత్తూరు: బాబు ష్యూరిటీలో పాల్గొన్న కలమట సాగర్



కంచిలి: ఎంఎస్ పల్లి గ్రామంలో..

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్

ఇచ్ఛాపురం రూరల్: భవిష్యత్ తరాలు బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్య మంత్రి కావాలని టీడీపీ నాయకులు దూపాన సూర్యనారాయణ అన్నారు. బిర్లంగి గ్రామంలో గురువారం బాబుష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిప్పన బాల, ఎన్.నూకయ్య, మహిళలు పాల్గొన్నారు.

● కంచిలి: చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీ నాయకుడు సూర్యనారాయణ అన్నారు. గురువారం ఎంఎస్ పల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రామారావు, శ్రీకాంత్, కిశోర్, భాస్కర్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

● కొత్తూరు: రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ తెలిపారు. గురువారం కొత్తూరులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు.

● పొందూరు: బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి పూర్తి స్థాయిలో మద్దతు లభిస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్ తెలిపారు. గురువారం లోలుగు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి బలగ శంకరభాస్కర్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: బిర్లంగిలో బాబు ష్యూరిటీలో టీడీపీ నాయకులు



పొందూరు: లోలుగులో బాబు ష్యూరిటీ కార్యక్రమం..

ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో సామాన్యులకు అన్యాయం

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్



న్యాయవాదులతోపాటు దీక్షలో కూర్చొన్న కూన రవికుమార్

అరసవల్లి: కార్పొరేట్లకు అనుకూలంగా తీసుకువచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలైతే ఆక్రమణదారునిదే భూమి అని, సామాన్యులు అన్యాయమైపోతారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. ఆక్రమణదారుల కోసమే ఈ చట్టాన్ని తీసుకువచ్చినట్టు ఉందని విమర్శించారు. గురువారం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యాయవాదుల రెండో రోజు రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ చట్టంతో తమ ఆస్తులపై ప్రజలు హక్కు కోల్పోవడమే కాకుండా ఆస్తి అంతా మరొకరి చేతుల్లోకి వెళ్లిపోతుందని, అందరూ దీనిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. భూ వివాదాలను పరిష్కరించే బాధ్యత న్యాయస్థానాల నుంచి తప్పించి రెవెన్యూ అధికారులకు అప్పగించడం అర్థరహితమన్నారు. రెండో రోజు దీక్షలో న్యాయవాదులు సూర వేణుగోపాలరావు, చింతపల్లి సూర్యనారాయణ, జె.అనితాదాస్, బెజ్జిపురపు సాయికీర్తి, కె.వెంకటలక్ష్మి, సంచాన విజయలక్ష్మి, పి.నాగమణి, డి.అమృత, అంపోలు సంధ్యారాణి పాల్గొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, కార్యదర్శి పొన్నాడ రాము, బార్ కౌన్సిల్ సభ్యుడు గేదెల వాసుదేవరావు, సీనియర్ న్యాయవాదులు శిష్టు రమేష్, వాన కృష్ణచంద్, సనపల హరి, కూన అన్నంనాయుడు, కొంక్యాన సుభాష్, ఎ.మురళీమోహనరావు, ఖగేంద్రనాథ్, కొత్తకోట అమ్మినాయుడు, అన్నెపు భువనేశ్వరరావు, ఆగూరు ఉమామహేశ్వరరావు, గురుగుబెల్లి నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. ● కోర్టు పరిధిలో ఉన్న వాటిని రెవెన్యూ పరిధిలోకి తీసుకు వచ్చేలా ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని చేయడం వైసీపీ అస్తవ్యస్త పాలనకు నిదర్శనమని ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గొండు శంకర్ అన్నారు. గురువారం న్యాయవాదుల రెండో రోజు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు.

● ఆమదాలవలస: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయాలని ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మీబాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కోర్టు ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ హక్కు చట్టం జీవో నెంబరు 512 న్యాయవాదులకు గొడ్డలిపెట్టు అన్నారు. నిరసనలో న్యాయవాదులు బొడ్డేపల్లి మోహన్‌రావు, పైడి వరహా నర్సింహం, తమ్మినేని అన్నంనాయుడు, గురుగుబెల్లి ప్రభాకరరావు, కిల్లి మార్కెండేయులు, వాడవలస రాజేశ్వరరావు, బూర్లె సీతారాం తదితరులు పాల్గొన్నారు.



ఆమదాలవలస: నినాదాలు చేస్తున్న న్యాయవాదులు



అరసవల్లి: మాట్లాడుతున్న గొండు శంకర్

'అంబాజీపేట' చిత్ర యూనిట్ సందడి



ప్రేక్షకులతో మాట్లాడుతున్న నటీనటులు

శ్రీకాకుళం క్రైం: అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ చిత్ర యూనిట్ గురువారం సందడి చేసింది. నగరంలోని ఎస్‌వీసీ థియేటర్‌లో మాట్నీ షో సమయంలో ఈ చిత్ర యూనిట్ ప్రేక్షలను కలిసి ఉర్రూతలూగించారు. మంచి కథలను ప్రేక్షకులు ఆదరిస్తారని మరోసారి రుజువు అయిందని దర్శకుడు దుష్యంత్ కాటుకనేని అన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ.. మంచి కథతో పాటు యువతకు సందేశాత్మకమైన చిత్రాలను ప్రేక్షకులు ఆదరించాలన్నారు. హీరోయిన్ శివాని, థియేటర్ మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా బౌన్సర్ల అత్యుత్సాహం వల్ల కొంత మంది ప్రేక్షలు ఇబ్బంది పడ్డారు.

రబీకి అందుబాటులో యూరియా



మాట్లాడుతున్న జగన్మోహన్‌రావు

ఇచ్ఛాపురం: రబీ పంటకు అవసరమైన యూరియా ఆర్బీకేల్లో అందుబాటులో ఉందని వ్యవసాయ శాఖ సంచాలకులు జగన్మోహన్‌రావు అన్నారు. గురువారం రత్తకన్న, బెల్లుపడ గ్రామాల్లోని ఆర్బీకేలను ఆయన సందర్శించారు. రబీ పంట సాగు గురించి అడిగి తెలుసుకోవడంతోపాటు నువ్వు పంట దిగుబడి ఎలా పెంచాలో రైతులకు అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆర్బీకేలకు ఈ-క్రాప్ ద్వారా రబీలో వేసిన పంటకు ఈ-క్రాప్ తప్పనిసరి అని తెలిపారు. ప్రస్తుతానికి కేసుపురం ఆర్బీకేలో 90 యూరియా బ్యాగ్స్, ఈదుపురం ఆర్బీకేలో 150 యూరి యా బ్యాగ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియా అవసరమైన రైతులు ఆర్బీకేలకు వెళ్లి తీసుకోవచ్చునని తెలిపారు.

రిమ్స్‌లో పిల్లల వైద్యంపై ఆరా



చిన్నపిల్లల వార్డులో పర్యటిస్తున్న బాలల హక్కుల చైర్మన్ కేసలి

అరసవల్లి: రిమ్స్‌లో పిల్లల అందిస్తున చికిత్సలపై రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం ఆరా తీశారు. గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో చిన్న పిల్లల వైద్య నిపుణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత రెండేళ్లగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన చిన్నారుల వివరాలు, బ్రెయిన్ డెడ్ కేసుల వివరాలు, వంశపారంపర్యంగా ఎదురవుతున్న వ్యాధులు, అందిస్తున్న చికిత్సలపై ఆరా తీశారు. ముందుగా పిల్లల వార్డులను వారు సందర్శించి తల్లిదండ్రులతో మాట్లాడారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ శ్రీలక్ష్మి, ఆర్ఎంవో వి.బాల సుభాషిణి, డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ నాయక్, చిన్న పిల్లల వైద్య నిపుణులు సతీష్‌చంద్ర, ఐసీడీఎస్ పీడీ బి.శాంతిశ్రీ, బాలల సంరక్షణ అధికారి వెంకటరమణ, గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి నీరజ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా రబీ నాట్లు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలో రబీ సీజన్ సాగు మొదలైంది. తేలుకుంచి, హరిపురం, మశాఖపురం, బిర్లంగి గ్రామాల్లో రైతులు రబీ నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత రెండు రోజులుగా మంచు విపరీతంగా కురవడంతో ఇబ్బందులు పడుతున్నామని, ఈ సీజన్‌లో వర్షాలు పడితే రైతులకు లాభం చేకూరుతుందని రైతులు చెబుతున్నారు. ఇప్పటి వరకు రాయితీపై ఎరువులు అందడం లేదని వాటిని త్వరగా అందించాలని కోరుతున్నారు.

ఓటుతో అవినీతికి అడ్డుకట్ట వేయాలి

అరసవల్లి: ప్రజాస్వామ్యంలో రాజ్యాధికారం ఓటు ద్వారానే వస్తుందని, అందువలన ప్రజాస్వామ్య మనుగడకు తమ ఓటుతో అవినీతికి అడ్డుకట్ట వేయాలని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. గురువారం తమ నివాసంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. అధికారాన్ని దక్కించుకునేందుకు అవినీతిపరులు ప్రజలను మోసపూరిత విధానాలతో మోసం చేస్తున్నారని, రాజకీయాలను వ్యాపారంగా మార్చి అక్రమార్జనను తెరతీస్తున్నారని దీనిని ప్రజలు ఓటు అనే ఆయుధంతో అడ్డుకోవాలన్నారు. లేకుంటే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదమన్నారు. ఈ విషయంలపై వివిధ సంఘాలు ప్రజలను చైతన్యవంతం చేయాలని, రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత, వివిధ వర్గాల వారు నిర్భయంగా తమ అభిప్రాయాలను వెలిబుచ్చాలని కోరారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు

కంచిలి: మండలంలో జరిగిన ఉపాధి పనుల్లో అవకతవకలు జరిగినట్టు గురువారం నిర్వహించిన సామాజిక తనిఖీల్లో బయటపడింది. 2022-23 సంవత్సరంలో పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ, ఐటీడీఏ, గ్రామీణ నీటి సరఫరా విభాగానికి సంబంధించి పనులు చేపట్టారు. మొత్తం 1376 పనులకు సంబంధించి 24,41,25,472 కోట్లు మేరా ఖర్చు చేసినట్టు ఎస్ఆర్‌పీ (రీసోర్సు పర్సన్) దాను తెలిపారు. మండలంలోని 31 పంచాయతీల్లో జరిగిన పనుల్లో సుమారు 70శాతం మేరా కొలతల్లో తేడాలు ఉన్నట్టు గుర్తించామని, కూలీల వేతనాల విషయంలో అదనపు పనిదినాలు వేసి బిల్లులు చెల్లింపులు జరిపినట్టు గుర్తించామన్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న కుంబరినౌగాం పంచాయతీలో మూడు బీటీ రోడ్డు పనులు రూ.81లక్షలతో చేపట్టినా అందుకు సంబంధించి రికార్డులు తమకు అందజేయలేదన్నారు. ఈ పనులుకు రికార్డులు ఇవ్వనందున అపరాధ రుసుం రూ.12వేలు వేసినట్టు తెలిపారు. జలంత్రకోట పంచాయతీ పరిధి నువగడ కాలనీనువా సాయి నుంచి బొంజు సాయి వరకు రూ.37లక్షల అంచనా వేసి, తుటాసాయి నుంచి దొళాసాయి వరకు పనులు చేపట్టినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు, డీవీవో లవరాజు, ఏపీడీ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో నీరజ, ఏపీవో ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ఇది అంకెల గారడీ బడ్జెట్

అరసవిల్లి: రూ.13 వేల కోట్ల రెవెన్యూ లోటును రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్య లోటును రూ.60వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదేనని, ఇది అంకెల గారడీ బడ్జెట్ అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ ఘాటుగా విమర్శించారు. గురువారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో ఏముందని ప్రశ్నించారు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58లక్షల కోట్లు అని, గత ప్రభుత్వం తీసుకున్న దానికంటే నాలుగు రెట్లు అధికమన్నారు. తీసుకున్న అప్పును కూడా అభివృద్ధి కార్యక్రమాలపై పెట్టి ఉంటే బాగుండేదని, కానీ దోపిడీకే వినియోగించారని విమర్శించారు. వైసీపీ పాలనలో ప్రతీ స్కీము ఒక స్కామని ఆరోపించారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఆమదాలవలస: కలివరం గ్రామంలో యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టీ ఆధ్వర్యంలో కళాజాత కళాకారుల ద్వారా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలు జరిగితే టోల్‌ఫ్రీ నెంబరు 193, రిజర్వు బ్యాంక్, ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మెన్ టోల్ ఫ్రీ నెంబరు 14448 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కలివరం క్లస్టర్ సీసీ ఎం.చంద్రరావు, వీవోఏ టి.శ్యామల పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ఎచ్చెర్ల: రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ ఎ.చంద్రశేఖరరెడ్డి అన్నారు. వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో రోడ్డు భద్రతపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే సురక్షితంగా గమ్యానికి చేరుకోగలమన్నారు. మితిమీరిన వేగం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం తదితర కారణాల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఎంవీఐ ఆర్.అనిల్ మాట్లాడుతూ.. ప్రతి వాహన చోదకునికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరని, అలాగే వాహనాలకు బీమా కూడా ఉండాలన్నారు. ఎంవీఐ వీవీ గంగాధర్ మాట్లాడుతూ.. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రమాదాల జరిగే తీరును వివరించారు. కళాశాల డైరెక్టర్ బుడుమూరు శ్రీరామ్మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ వీకే చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఆమదాలవలస: చింతాడ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన బోర కుమార స్వామికి, జాతీయ స్థాయి సైన్స్‌లో తన ప్రాజెక్టును తీసుకెళ్లి బహుమతి పొందిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిని గురువారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్షుడు తంగి మురళీమోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి దానేటి కేశవరావు, గౌరవాధ్యక్షుడు పప్పల రాజశేఖరరావు, ఉపాధ్యక్షుడు గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పించాలి

ఇచ్ఛాపురం: అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని ఈఆర్‌వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.సుదర్శన్ దొర అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అప్పారావు అధ్యక్షతన 33 మంది సెక్టార్ అధికారులతో సమీక్షించారు. ఎన్నికల సమయంలో చేపట్టాలిన విధులు, బాధ్యతలను వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మూల భాస్కర్ అప్పారావు, డీటీలు ఎస్.గురుప్రసాద్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన



యంత్రాల పనితీరు వివరిస్తున్న ట్రైనర్లు

కలెక్టరేట్: ఎన్నికల నియమావళి, సమాచార సాంకేతికతపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సీపీవో ప్రసన్నలక్ష్మి, ట్రైనర్లు వెంకటరామన్, మెప్మా పీడీ కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం జడ్పీ సమావేశ మందిరంలో జరుగుతున్న శిక్షణ శిబిరంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ఖర్చులు, నియమావళిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో రామ్మోహనరావు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.